RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మార్చి : 21 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 67



2లో

## మాజీ సియం జగన్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే లు అన్నా, జంకె

## మేము కాదు దొంగలం..

# మీరే దొంగలు...!





ఎమ్మెల్యే,రాష్ట్ర వైకాపా అధికార ప్రతినిధి తాటిపర్తి

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (మార్చి 20):

మేము ఏమి దొంగలం కాదని కోట్లాది మంది ప్రజల ఓటు హక్కు తో వారి సమస్యలపై పోరాడడానికి శాసనసభ్యులు గా ఎంపికై ఉన్నామని తమను దొంగలని సంబోధించడం వారి విజ్ఞతకే వదిలి వేస్తున్నామంటూ ఎర్రగొండపాలెం శాసనసభ్యులు రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. ట్విట్టర్ వేదికగా ఆయన మాట్లాడుతూ తాము దొంగల వలె అసెంబ్లీకి హాజరవుతూ సంతకాలు చేస్తున్నారంటూ ఆరోపణలు చేయడం పట్ల ఆయన స్పందించారు.అసలు దొంగలు అంటే పార్టీకి వెన్నుపోటు పొడవడమే కాక ఇతరులు ఏర్పాటు చేసుకున్న పార్టీని స్వాధీనం చేసుకున్న వారిని, వైస్రాయ్ హొటల్లో గతంలో ప్రయోగాలు చేసిన వారిని, సాక్షాత్తు పార్టీ సృష్టికర్త అయిన దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పై చెప్పులు వేసిన వారిని, ఆయన నుండి పార్టీని లాక్కున్న వారిని దొంగలంటారని ఆ విషయాన్ని గౌరవ స్పీకర్ గుర్తు చేసుకోవాలన్నారు. తాము రాజ్యాంగబద్ధంగా ప్రజల ఓట్లతో గెలుపొందిన వారమని గతాన్ని సైతం స్పీకర్ గుర్తుంచుకోవాలన్నారు.గతంలో జరిగిన పరిస్థితులు రెండు రాష్ట్రాల ప్రజలకు తెలిసిన విషయమే అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా రాష్ట్ర ప్రజలను వంచించింది కాక అడ్డగోలుగా అధికారం ఉందని రాజ్యాంగం బద్దంగా గెలిచిన నాయకులను విమర్శించడం దారుణం అన్నారు...

తామేమి అడ్డగోలుగా ప్రవర్తించడం లేదని అధికార దాహం కోసం గోడలు దూకి పార్టీని స్వాధీనం చేసుకోలేదని, ఇతరులను మోసం చేయడం లేదని ఆయన అన్నారు. మోసం చేస్తున్న పార్టీ ఏదో మోసం చేసిన వ్యక్తులు ఎవరో?

2లో

## కాటమరాజు తిరునాళ్ళ ఏర్పాట్లను పరిశీలించిన సబ్ కలెక్టర్



- సబ్ కలెక్టర్ కు ఆలయ విశిష్టత తెలిపిన నిర్వాహకులు

8లో

## రు. 10 లక్షలు తీసుకొని ఆన్లైన్ చేశారు...!




- ఎమ్మార్వో, డిప్యూటీ ఎమ్మార్వో, ఆర్ ఐ లపై ఆరోపణలు
- పురుగుల మందు డబ్బా లతో బాధితుల నిరసన

అగ్ని న్యూస్, పెద్దారవీడు (మార్చి 20) :

ఎమ్మార్వో ఆఫీస్ ముందు తోకపల్లి ప్రజలు పురుగుల మందు డబ్బా లతో మాకు అన్యాయం జరిగింది అంటూ ఆందోళనకు దిగారు. 263-3,102-1 సి, 349, 23,19 సర్వే నెంబర్లు గల భూమిని తహసీల్దారు,

2లో

## మాజీ సియం జగన్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే లు అన్నా, జంకె

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 20): తాడేపల్లి పార్టీ కార్యాలయంలో మాజీ సియం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గిద్దలూరు మాజీ శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు, మార్కాపురం నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు జంకె వెంకటరెడ్డి లు మర్యాద పూర్వకంగా కలిశారు. వారు ఇరువురుపార్టీ సమస్యలు, నియోజకవర్గం సమస్యలను వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి వివరించారు. ఇటీవల పార్టీ మారిన నాయకుల గురించి చర్చకు వచ్చినట్లు సమాచారం. అలాగే గత ఎన్నికల్లో పార్టీకి ద్రోహం చేసిన వారిపై కూడా చర్చ జరిగింది అని సమాచారం.

## మేము కాదు దొంగలం.. మీరే దొంగలు..!

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ప్రజలకు కేవలం 9 నెలల కాలంలోనే అవగతమైందన్నారు.... అడ్డగోలుగా హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని అమలు చేయకుండా ఒకవైపు రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం మాత్రమే అన్నారు.. తెలుగుదేశం పార్టీ ఎవరిదో రాష్ట్రంలో ఉన్న ఆరు కోట్ల మంది ప్రజలకు తెలిసిన విషయమన్నారు. ప్రజలను మోసం చేయడంలో తామేమి ముందంజలో ఉండలేదని ప్రథమ స్థానంలో ఎవరు ఉన్నారో రాష్ట్ర ప్రజలకు తెలిసిందే అన్నారు... హామీలు అమలు చేయాలని కోరుతున్న నాయకులను అక్రమ అరెస్టులు చేయడమే కాక ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు పెట్టిన ఘనత తమది ప్రతీకార ప్రభుత్వ కాదంటూ అంటూనే మరోవైపు రెడ్ బుక్ అంటూ రాష్ట్రంలోని నాయకులను సామాన్య కార్యకర్తలను ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నది ఎవరో.....ఎవరిదో మోసం ఎవరు చేస్తున్నారు వారి నైజం దేశ ప్రజలకు తెలిసిన విషయమే అని ఆయన ట్విట్టర్ వేదికగా తెలిపారు.. అసెంబ్లీని మోసం చేస్తున్నామని దొంగల వలె సంతకాలు చేస్తున్నామని ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపణలు చేస్తున్నారని మరి గతంలో ఆ పార్టీకి చెందిన పలువురు ప్రజా ప్రతినిధుల పరిస్థితి ఏమిటంటూ ఆయన ప్రశ్నించారు... అంటే వారు అసెంబ్లీకి రాకుండా నే తమ విధులు నిర్వహించారు అంటూ ఆయన ప్రశ్నించారు. సమస్యలను ప్రశ్నిస్తే సమస్యలపై పోరాడే వారిపై ఈ విధంగా నిందారోపణలుచేయడం ఎవరికి వెన్నతో పెట్టిన విద్య అనే విషయం ప్రతి ఒక్కరికి తెలుసు అన్నారు.. నిజంగా కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలపై వారి సమస్యలపై ఆపేక్ష ఉంటే వెంటనే ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి ప్రయత్నించాలని ప్రశ్నిస్తారు అన్న నెపం తోనే తమకు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని ఆయన అన్నారు. సూపర్ సిక్స్ పేరిట ప్రజలను మరో మారు మోసం చేసిన ఘనత రాష్ట్ర రాజకీయ చరిత్రలో కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని దీనిని మాత్రం ప్రజలు మాత్రం మరువరని భవిష్యత్తులో వారికి రాష్ట్ర ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ధ్వజమెత్తారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## రు. 10 లక్షలు తీసుకొని ఆన్లైన్ చేశారు...!

మొదటి పేజి తరువాయి ...

డిప్యూటీ తహసిల్దార్ తో కలిసి పేద ప్రజలకు అన్యాయం చేశారంటూ గురువారం వారు ఆరోపించారు.నకిలీ డాక్యుమెంట్ సృష్టించి బినామీ పేర్లతో రిజిస్టర్ చేయించి ఆ తర్వాత మేకల శంకర్ పేరు మీద రిజిస్టర్ చేయించుకున్నారు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోకపల్లి గ్రామస్తుల మానసిక క్షోభ ని ఎవరు ఆలకించరా అంటూ ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వంలో ఇదే మేకల శంకర్ రావు కేసులు పెట్టించి, బెదిరించి మా భూములను ఆక్రమించి పోయాడని, ఇప్పుడు ఇలానే చేస్తున్నాడని, ఇతనిని ఎవరు అడ్డుకోలేరా అంటు గ్రామస్తులు వాపోతున్నారు. ఒరిజినల్ రికార్డులని అధికారులకు చూపించి మాకు న్యాయం చేయమని మొర పెట్టుకున్నా లాభం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు లంచాలు మెక్కి,ఇప్పుడు మేకల శంకర్ రావు పేరు మీదనే ఆన్లైన్ చేసి, పాస్ బుక్ మంజూరు చేశారని తెలిపారు. తహశీల్దార్, డిప్యూటీ తహసిల్దార్,ఆర్ఐ,విఆర్ఓలు 10 లక్షల రూపాయలు లంచం తీసుకుని నకిలీ డాక్యుమెంట్ సృష్టికర్త మేకల శంకర్ రావుకి ఆన్లైన్ చేశారు అనిఆరోపించారు.సంబంధిత అధికారులు సమగ్రత విచారణ జరిపించి న్యాయం చేయాలని తోకపల్లి గ్రామస్తులు బిత్ర తిరుమలమ్మ, బిత్రా వెంకటనారాయణ,వి మల్లికార్జున లు పురుగు మందు డబ్బా చేత పట్టుకొని ఆందోళన చేపట్టారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల



అగ్నిన్యూస్,గిద్దలూరు(మార్చి20): గిద్దలూరు పట్టణం నరవ రోడ్డులోని ఆనంద నిలయంలో మాజీ ఎంపీపీ కీ. శే. దప్పిలి లక్ష్మమ్మ దశదిన కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కమతం శ్రీను, ప్రతాపరెడ్డి, భాస్కర్ రెడ్డి పలువురు ప్రముఖులు, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన



అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 20): 2026 కల్లా పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలని సబ్ కలెక్టర్ కార్యాలయం లో సిపిఎం నాయకులు గురువారం నిరసన తెలిపారు.అనంతరం కోర్టు సెంటర్ లో ధర్నా చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కొక్క పిడిఎఫ్ కు 20 లక్షల రూపాయలు ఆర్&ఆర్ ప్యాకేజి చెల్లించాలని,కటాఫ్ తేదీని ఎత్తివేసి ప్రాజెక్టు నీరు వదిలే నాటికి 18 సం.ఎలు నిండిన యువతీ, యువకులకు అందరికీ ఆర్&ఆర్ ప్యాకేజి తోపాటు ఇంటి స్థలాలు యివ్వాలని కోరారు. గజిట్ నోటిఫికేషన్ ప్రకారం అన్ని గ్రామాల నిర్వాసితులకు ఏక పర్యాయం ఆర్ఆర్ ప్యాకేజి చెల్లించాలని, అవార్డు పూర్తి అయిన అనంతరం పెండింగులో వున్న పిడిఎఫ్ కుటుంబాలను అవార్డు పాస్ చేయాలని కోరారు. ముప్పు గ్రామాలలో మౌళిక సౌకర్యాలు కల్పించడంతో పాటు 2013 భూసేకరణ చట్టాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. మార్కాపురం జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని, మార్కాపురం మెడికల్ కాలేజీ పూర్తి చేసి ప్రభుత్వంలో ఆధీనంలో నడపాలని కోరారు.

## క్షతగాత్రునికి చైతన్య జ్యోతి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యుల చేయూత



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(మార్చి 20): పట్టణంలోని కొలుకుల రోడ్డు నందు నివాసం ఉంటున్న సూరె చిన్న సత్యనారాయణ బుధవారం సాయంత్రం అనకుంట( యర్రగొండపాలెం పెట్రోల్ బ్యాంకు, మార్కాపూర్ రోడ్డు) దగ్గర యాక్సిడెంట్ అయి ఒక కాలు పూర్తిగా నలిగిపోయి విరిగిపోయింది. అతడు ఆర్థికంగా పూర్తిగా ఇబ్బంది పడుతున్నాడు . వారి కుటుంబ సభ్యులు కూడా ఆర్థికంగా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద బాధ లొ ఉండగా , సూరె చిన్న సత్యనారాయణ ను వెంటనే నరసరావుపేటకు తీసుకొని వెళ్లవలసిందిగా డాక్టర్లు తెలిపారు. వైద్య ఖర్చులు నిమిత్తం దాతలు ఎవరైనా తమ వంతు సహాయాన్ని చేయవలసిందిగా బాధితుని బంధువులు కోరారు. ఈ విషయం తెలిసిన వెంటనే చైతన్య జ్యోతి ఫ్రెండ్స్ సర్కిల్ సర్కిల్ తరఫున రు. 5000, ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు ఎస్ ఎస్ వి ఎస్ కృష్ణ, వి.కోటేశ్వర్లు, పబ్బిశెట్టి రవికుమార్, మలిపెద్ది రవీంద్రబాబు, ఆడిపి నాగయ్య లు అదనముగా రు.3,500 ఇవ్వగా మొత్తం కలిపి రు.8,500 లను ఫోన్ పే ద్వారా పంపడం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ఆపద లో ఉన్న వారికి మా సభ్యులు తమకు చేతనైనంత సహాయం అందించడంలో ముందంజలో ఉంటారని, స్థానిక, స్థానికేతరులు గాని , వివిధ స్వచ్ఛంద సంస్థలు గాని ఇలాంటి బాధితులకు సహాయమందించడానికి ముందుకు వచ్చి ఆదుకోవాలని సభ్యులు కోరారు.

## రక్తదానం అభినందనీయం



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (మార్చి 20): యర్రగొండపాలెం మండలంలోని సుద్ధకురవ తండా గ్రామానికి చెందిన నాగు నాయక్ అనే వ్యక్తికి ఆరోగ్యం బాగాలేక యర్రగొండపాలెం రవీంద్ర ఉదయ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. రక్త కణాలు తగ్గడంతో రక్తం అవసరం పడటంతో సోషల్ మీడియా వేదికగా వాట్సాప్ గ్రూప్ లో రక్తం అవసరమని పోస్ట్ చేశారు. ఆసరా ట్రస్ట్ వారు శ్రీనివాస్ నాయక్ వెంటనే స్పందించి రక్తదానం చేశారు.రక్తదానం చేసిన శ్రీనివాస్ నాయక్ కు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసరా ట్రస్ట్ బాణావత్ రవి నాయక్, గోపాల్ నాయక్, బద్దు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు పోషన్ భీ ఫడాయి భీ శిక్షణ కార్యక్రమము



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (మార్చి 20): మిషన్ పోషన్(2.0), అంగన్వాడీలో భాగంగా పోషన్ బీ పడాయి బి శిక్షణ కార్యక్రమాలు మార్చి 20వ తేదీ నుండి 22 వరకు మూడు రోజులు యర్రగొండపాలెం లోని అంబేద్కర్ నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు జరుగుతున్నాయని ఐసిడిఎస్ సిడిపిఓ ఎం పద్మావతి తెలియజేశారుఈ శిక్షణ శిబిరంలో 141 మంది అంగన్వాడీ వర్కర్లకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నవ చేతన (0-3 సం), ఆదార్ శిల కార్యక్రమాలు భారతదేశం లోని అన్ని అంగన్వాడీ కేంద్రంలో ఒకే విధంగా ఒకే రకమైన విధి విధానాలను అమలు చేస్తుందనీ తెలిపారు. భారతదేశంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో నమోదైన మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలకు ఆట ఆధారిత అభ్యాసన ద్వారా ప్రాంతీయతకు అనుగుణంగా ఖర్చు లేకుండా తక్కువ ఖర్చుతో మెటీరియల్ తయారు చేసి పిల్లలకు విద్యను అందించడం ద్వారా పిల్లల్లో సమగ్ర అభివృద్ధి లేదా సర్వతోముఖ అభివృద్ధిని పెంపొందించడానికి పోషన్ బి ఫడాయిభీ శిక్షణ కార్యక్రమం ఉద్దేశించబసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఎం.పద్మావతి, సూపర్వైజర్లు కే.వెంకట సుబ్బమ్మ , ఎన్.శివలక్ష్మి, ఎం.హైమవతి, డి.మరియ కుమారి, ఐటిసి ప్రథం జిల్లా కోఆర్డినేటర్ ఎస్. వెంకట్రావు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికలకు శక్తి కార్యక్రమం పై అవగాహన






అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 20): జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు మార్కాపురం జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో శక్తి ప్రోగ్రాం పై టూ టౌన్ ఎస్ఐ డాక్టర్ రాజమోహన్ రావు, సిబ్బంది బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ నేర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బాలికల కోసం శక్తి కార్యక్రమం అనేది బాలికలకు వారి సామర్థ్యాన్ని గుర్తించి, సాధికారత కల్పించేందుకు, వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు, సమాజంలో సమానమైన పాత్ర పోషించే లా చేయడానికే ఉద్దేశించిన కార్యక్రమం అని తెలిపారు. ఇది బాలికల విద్య, ఆరోగ్యం, పోషణ, నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టి సారిస్తుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ యం శ్రీనివాసరెడ్డి, పోలీస్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


## సుందరయ్య కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి



- కమీషనర్ ను కోరిన కాలనీ వాసులు

అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 20): పట్టణంలోని మూడో వార్డు లోని సుందరయ్య కాలనీకి మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరుతూ స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద  గురువారం సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి సోమయ్య మాట్లాడుతూ సుందరయ్య కాలనీలో కనీస సౌకర్యాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీకి రోడ్లు,డ్రైనేజీ, సౌకర్యాలు వాటర్ ట్యాంక్ లు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. రోడ్లు డ్రైనేజీ సౌకర్యం లేక చిన్నపాటి వర్షం పడ్డ ప్రజలు నడవలేని పరిస్థితిని అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే జోక్యం చేసుకొని సుందరయ్య కాలనీ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కమిషనర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కాలనీలో సందర్శించి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు పి రూబెన్, కే కాశయ్య జవ్వాజి రాజు, విక్టర్, రాజబాబు, శారా, పి దేవమ్మ, బుజ్జమ్మ ఎలిశమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలు చేసుకునేందుకు ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపు




అగ్నిన్యూస్,గిద్దలూరు(మార్చి20(: గిద్దలూరు ఏ  బి యం పాలెంలోని 4వ వార్డులో నివాసముంటున్న పానుగంటి డానియల్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. మృతుడి కుటుంబం ఆర్థికంగా వెనకబడి ఉండడంతో దానియేలు అంతక్రియలు పూర్తి చేసేందుకు కుటుంబ సభ్యులు ఆర్థిక కష్టాలు ఎదుర్కొంటున్నారు. దానియేలు తో పాటు వారి కుటుంబ సభ్యులు కూలికి వెళ్తే కానీ కుటుంబం జరగదు. పేదరికంలో కొట్టుమిట్టాడుతూ అంతక్రియలు పూర్తి చేసుకునేందుకు ఇబ్బంది పడుతున్న దానియేలు కుటుంబానికి దాతలు తోచినంత ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకోవాలని దానియేలు కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. ఎవరన్నా దానియేలు కుటుంబానికి సహాయం చేయాలనుకుంటే ఫోన్ పే 9652241406 నంబర్ కు తోచిన సహాయాన్ని అందించాలని వేడుకుంటున్నారు.

## స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవుల్లో కాపులకు 15 శాతం అవకాశం కల్పించాలి





- మున్సిపల్ శాఖ మంత్రికి రాష్ట్ర కాపు, బలిజ, తెలగ మహాసభ స్టీరింగ్ కమిటీ ప్రతినిధి బృందం వినతి

అగ్ని న్యూస్,విజయవాడ (మార్చి 20): రాష్ట్రంలో ఎన్ డి ఎ కూటమి అధికారంలోకి రావడానికి తీవ్రంగా కృషి చేసిన కాపు, బలిజ, తెలగ లకు  నామినేటెడ్, స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా నిష్పత్తి ప్రాతిపదికన 15 శాతం పదవులు ఇవ్వాలని రాష్ట్ర కాపు,బలిజ, తెలగ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం సభ్యులు  శాసనాల వీరబ్రహ్మం, చెన్ను శివప్రసాద్ (అడ్వకెట్), కెవి. రమణ, కె.రాఘవయ్య లు  రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ను గురువారం మంత్రి నివాసంలో కలసి వినతి పత్రం అందజేశారు. టిడిపి ఆవిర్భావం నుండి రాయలసీమ లో బలిజ, కోస్తా ఆంధ్రలో కాపు, మరికొన్ని ప్రాంతాల్లో తెలగ పేరుతో  ఆ పార్టీకి పూర్తి స్థాయిలో మద్దతు ప్రకటిస్తూ, అధికారంలోకి వచ్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరిగిందని వారన్నారు. ప్రభుత్వ నామినేటెడ్, అలాగే భవిష్యత్తులో జరగబోవు పంచాయితీ, ఎంపిటీసీ,జడ్పీటిసి ఎన్నికల్లో 15 శాతం, ఎమ్మెల్సీ, రాజ్యసభ సభ్యులుగా ఈ వర్గాలకు అవకాశం కల్పించాలని కోరారు. అలాగే గతంలో ఇచ్చిన విధంగా గాజుల బలిజ, పెరిక బలిజ,ఈడిగ, శెట్టి బలిజ లకు బిసి ధృవీకరణ పత్రాలు తిరిగి మంజూరు చేయాలని కోరారు కాపు కార్పొరేషన్ కు నిధులు కేటాయించి విద్యా,వ్యాపార అభివృద్ధికి సహకరించాలని, అలాగే నిర్మాణంలో ఉన్న కాపు భవనాలను పూర్తి చేయాలని మంత్రిని కోరారు. టిడిపి రాష్ట్ర పరిశీలకులు ,ఏపి కాపు, బలిజ, తెలగ మహాసభ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు శాసనాల వీరబ్రహ్మం,అడ్వకేట్ చెన్ను శివ ప్రసాద్, కె.రాఘవయ్య,(నెల్లూరు), కెవి రమణ (కుప్పం) తదితరులు మంత్రి నారాయణ ను కలసిన వారిలో ఉన్నారు.

## పేదలకు ప్రభుత్వ పథకాల్లో అధిక ప్రాధాన్యత



– బీజేపీ నాయకులు కృష్ణారావు

అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 20): పి 4 సర్వేలో నమోదైన పేదరికపు కుటుంబాల వారికి ప్రభుత్వ పథకాలలో అధిక ప్రాధాన్యం ఇచ్చే లాగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి పీవీ కృష్ణారావు తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం నిర్వహించిన గ్రామ సభలలో భాగంగా మార్కాపురం పట్టణం లోని 12 వ సచివాలయంలో గురువారం నిర్వహించిన గ్రామ సభలో  పీవీ కృష్ణా రావు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా  పి 4 నిర్వహించిన సర్వేలో పూర్ ఫ్యామిలీ లు గణన లెక్కలు తయారు అయ్యాయని,  ఈ లెక్కలను గ్రామ సభల ద్వారా పరిశీలించి ఫైనల్ చేయబడిందని తెలిపారు. 12 వ సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సచివాలయం అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ తో పాటుగా బిజెపి నాయకులు రామకృష్ణ, బేతంశెట్టి అనిల్, జనసేన నాయకులు సురేష్, నరసింహారావు, టిడిపి నాయకులు కొప్పుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే  only soft copy



# అసలైన తెదేపా కార్యకర్తలకు న్యాయం జరగలేదు

**- ఆవేదన వ్యక్తం చేస్తున్న తెదేపా కార్యకర్తలు**

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (మార్చి 20): తెలుగుదేశం స్థాపించిన నాటి నుండి నేటి వరకు ఆనాడు కాంగ్రెస్ పార్టీ వారు ఈనాడు వైసిపి పార్టీ నాయకులు ఎన్ని ఇబ్బందులు పెట్టిన తెలుగుదేశం పార్టీని మా భుజాలపై మోస్తూ కష్టపడి పార్టీకి పని చేసాము. చంద్రబాబును జైల్లో వేస్తే ప్రతిరోజు ఎర్రగొండపాలెం వెళ్లి ఆయనకు మద్దతుగా నిలిచాము. ఎన్ని అవంతరాలు ఎదురైనా పార్టీని విడిచిపెట్టలేదు. అలాంటి మాకు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయం జరగలేదని పుల్లల చెరువు మండలం రాచకొండ పంచాయతీ లో ఉమ్మడివరం గ్రామంలోని మాజీ సర్పంచ్ జట్టబోయిన గంగయ్య, ముడిమేళపు వెంకట్ రెడ్డి లు గురువారం పుల్లలచెరువు బస్టాండ్ సెంటర్లో వారి ఆవేదన వెల్లగక్కారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ కార్యకర్తలు తమ పనులను చక్కదిద్దుకుంటారని అందరికి తెలిసిన విషయమే, కానీ పార్టీ వచ్చి 9 నెలలు కావస్తున్న, మా గ్రామంలో ఇంతవరకు రేషన్ డీలర్లను మార్చలేదు. ఫీల్డ్ అసిస్టెంట్ ను మార్చకుండా గత ప్రభుత్వం లో ఉన్నవారిని కొనసాగించటం చాలా బాధాకరంగా ఉన్నదని వైసిపి కి చెందిన వారికి పనులు చక చక జరుగుతున్నాయని, గత వైసిపి ప్రభుత్వంలో పనులన్నీ వారికే జరిగాయని, మా పార్టీ వచ్చిన మాకు పనులు జరగట్లేదు వైసిపి వారికే పనులు చేసి పెడుతున్నారని మాజీ సర్పంచి జి గంగయ్య,ఎం వెంకట రెడ్డి లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ వచ్చి 9 నెలలు కావస్తున్న ఇంకా వైసీపీ నాయకులే పెత్తనం చేస్తున్నారని వారు చెప్పిందే మా గ్రామంలో చెల్లు బాటు అవుతుందని పార్టీ వచ్చి మాకు ఒరిగిందేమీ లేదని ఇకనైనా మా ఆవేదన అర్థం చేసుకొని నాయకులు లేదా ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మాకు న్యాయం చెయ్యకపోతే అధిష్టానం వద్దకు వెళ్తామని , మేమే కాదు పార్టీలో మండలంలో చాలామంది కార్యకర్తలు మునుముందు బయటికి వచ్చి పత్రికా ప్రకటన ఇస్తారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా కార్యకర్తలకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# గుండె పోటు తో కార్మికుడు శ్రీనివాసులు మృతి



**- కుటుంబాన్ని ఆదుకోవాలని వినతి**

అగ్ని న్యూస్,పెద్దారవీడు (మార్చి 20): పెద్దారవీడు మండలం తమ్మడపల్లి గ్రామానికీ చెందిన సీపీఐ అనుబంధ సంస్థ హనుమాన్ జంక్షన్ ముఠా కార్మిక సంఘం సెక్రటరీ కన్నెబోయిన శ్రీనివాసులు (40) కుంట దగ్గర మిర్చి అన్లోడ్ చేస్తూ గుండె పోటు వచ్చి కుప్ప కూలి పడిపోయాడు. వెంటనే సహచర కార్మికులు ఆయనను యర్రగొండపాలెం డా రవీంద్ర హాస్పిటల్ కు తీసుకుని వెళ్లి చూపిస్తుండగా మరణించాడు ఆయన కు భార్య వెంకటమ్మ,పిల్లలు శివ ఇంటర్ , కుమార్తె మల్లీశ్వరి డిగ్రీ చదువుచున్నారు.అకాల మరణం చెందిన కన్నెబోయిన శ్రీనివాసులు కుటుంబాన్ని పరామర్శించి, అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని భారత కమ్యునిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి పిన్నెబోయిన చిన్న నాగయ్య, ఏ ఐ టి యు సి నియోజకర్గ కార్యదర్శి బాణాల రామయ్య కోరారు.ఈ కార్యక్రమం లో బాల శేఖర్ ముఠా కార్మికులు, బందువులు, గ్రామ పెద్దమనుషులు, ప్రజలు పాల్గొన్నారు.



## హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి



**- ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించిన టూ టౌన్ ఎస్ఐ డా.రాజమోహన్**

అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 20): పట్టణ పరిధిలోని ఎస్టేట్ సమీపంలో నేషనల్ హైవే 565 పై ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్.డ్రైవింగ్ లైసెన్స్ ఆర్సి లేని, ఇన్సూరెన్స్ వాహనదారులకు గురువారం టూ టౌన్ ఎస్సై డాక్టర్ రాజమోహన్ రావు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టూ టౌన్ ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు పొరపాటున జరగరాని సంఘటన జరిగితే మిమ్మల్ని నమ్ముకున్న మీ కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉంటుందని తెలిపారు. వాహనాదారులు తప్పకుండా హెల్మెట్,డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, లేని యెడల పొరపాటున ప్రమాదం జరుగితే ఏ ఇన్సూరెన్స్ కంపెనీలో కూడా క్లైమ్ చేయవని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు అన్ని జాగ్రత్తలు తీసుకొని క్షేమంగా ఇంటికి చేరుకోవాలని సూచించారు. ఈ అవగాహన సదస్సులో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో తిరుణాళ జరుపుకోవాలి



**- దర్శి డిఎస్పి బి లక్ష్మీనారాయణ, సిఐ టి వెంకటేశ్వర్లు**

అగ్నిన్యూస్,కొనకనమిట్ల(మార్చి20):ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ వెలుగొండ వెంకటేశ్వర స్వామి తిరుణాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భక్తులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని దర్శి డిఎస్పి బి లక్ష్మీనారాయణ,సిఐ టి వెంకటేశ్వర్లు కోరారు. వెలుగొండ క్షేత్రాన్ని సందర్శించి అక్కడి ఏర్పాట్లను స్వామి సేవకులు కుందూరు కాశిరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయాలని చెప్పారు. తిరుణాలలో ప్రజలు ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. బ్రహ్మోత్సవాలలో ప్రశాంతతకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా వివేక్షించేది లేదని వారు హెచ్చరించారు.



## బాధితురాలికి ఆర్థిక సాయం అందించిన వైసీపీ యువ నాయకులు వేమిరెడ్డి



అగ్ని న్యూస్,గిద్దలూరు (మార్చి 20): మండలం లోని ఓబుళాపురం గ్రామంలో ఆదివారం వేకువజామున దుగ్గిపోగు రాములమ్మ కు చెందిన పూరి గుడిసె కాలిపోయింది. ఈ సంఘటనలో గుడిసె లోని సామగ్రి తో పాటు తన కుమార్తె వివాహం కోసం దాచి ఉంచిన నగదు కూడా అగ్నికి ఆహుతి అయ్యింది. ఈ విషయం తెలుసుకున్న గిద్దలూరు వైసిపి యువ నాయకుడు వేమిరెడ్డి రామచంద్ర రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని బాధితురాలికి పదివేల రూపాయలు (10,000-00) ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ ఛైర్మెన్ బొర్రా కృష్ణ రెడ్డి, సర్పంచ్ బొర్రా సుధాకర్ రెడ్డి, వైస్ సర్పంచ్ పల్లా సుబ్బారెడ్డు, మాజీ సర్పంచ్ శీలం పోట్రెడ్డి, ఎంపీటీసీ దేవదాస్, వార్డు మెంబర్ భూమిరెడ్డి, ఇ.దిలీప్ రెడ్డి,తాటగిరి ప్రతాప్, దుగిప్పోగు యావన్, కొమునూరి సుబ్బయ్య, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## చలువ పందిళ్ళు, చలివేంద్రాలు ఏర్పాటు చేయండి



### - మున్సిపల్ కమిషనర్ ను కోరిన బీజేపీ నాయకులు

అగ్ని న్యూస్,గిద్దలూరు (మార్చి 20): ఎండలు తీవ్రంగా ఉండడము వలన ప్రజలు చాల ఇబ్బందులకు గురవుతున్నారని ప్రతి సెంటర్ లో చలువ పందిళ్ళు,చల్లని నీటి చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలు, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని బిజెపి నాయకులు కమీషనర్ ను కోరారు.పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో బిజెపి నాయకులు గురువారం మున్సిపల్ కమిషనర్ నుకలిశారు.గిద్దలూరు పట్టణములో మంచినీటి కేంద్రాలు ,చలువ పందిళ్ళు అవసరాన్ని గుర్తించి వెంటనే ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, పట్టణము లో దోమల విపరీతంగా ఉన్నాయని కావున ప్రతి వారము దోమల ఫాగింగ్ తప్పనిసరి కొనసాగించాలని కోరారు. అలాగే గాంధీ బొమ్మ సెంటర్ లో యూరినల్ సెంటర్,టాయిలెట్ లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్య క్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు తో పాటు జిల్లా జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ,పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,సీనియర్ నాయకులు రా చర్ల కాసులు,పట్టణ నాయకులు మునగనూరి రామకృష్ణ,సీనియర్ నాయకులు వినోద్ కుమార్ రెడ్డి, గర్రె శ్రీధర్ ,కొప్పరపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



RK అగ్నిన్యూస్ The Power Of Truth

21 శుక్రవారం , మార్చి 2025



# నాటు సారా బట్టీ ధ్వంసం

అగ్నిన్యూస్,కొమరోలు(మార్చి20): మండలంలోని ఎర్రగుంట్ల గ్రామంలో దాడులు నిర్వహించి నాటు సారాయి బట్టీని, 100 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ యం జే రావు తెలిపారు.నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా డైరెక్టర్, ఎన్ఫోర్స్మెంట్,స్టేట్ టాస్క్ ఫోర్స్ మంగళగిరి వారి ఆదేశాల మేరకు సిహెచ్ బాల నరసింహారావు ఇన్స్పెక్టర్ ఎస్టిఎఫ్ మంగళగిరి వారు వారి సిబ్బందితో కలిసి గిద్దలూరు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం జె రావు వారి సిబ్బంది గురువారం ఉదయం విశ్వసనీయ సమాచార మేరకు మధ్యవర్తుల తో కలిసి నిర్వహించిన దాడులలో 100 లీ బెల్లం ఊట ను ధ్వంసం చేయడంతో పాటు, ఒక ఒక వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద 20 లీటర్ల నాటు సారాయిని ఒక పల్సర్ బైక్ ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.నాటు సారాయి తయారు చేయడం కలిగి ఉండడం అమ్మడం రవాణా చేయడం ఆంధ్ర ప్రదేశ్ చట్టం ప్రకారం నేరం కనుక అలాంటి నేరాలకి పాల్పడే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకొన బడునని అలాంటి నేరాలకు పాల్పడే వారి సమాచారాన్ని గిద్దలూరు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్ 9440902507 కు సమాచారం అందించవలసిందిగా కోరారు. ఈ దాడుల్లో గిద్దలూరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది ఎస్.కె యూసఫ్ షరీఫ్, హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్లు శ్రీపతి అషదుల్లా, సుమంత్, ఎంసీ వెంకటేశ్వర్లు, పి వెంకటేశ్వర్లు, రహమతుల్లా పాల్గొన్నారు.

## కాటమరాజు తిరునాళ్ళ ఏర్పాట్లను పరిశీలించిన సబ్ కలెక్టర్

మొదటి పేజి తరువాయి ...

అగ్ని న్యూస్,పెద్దారవీడు (మార్చి 20): కాటమరాజు తిరునాళ్ళ ఏర్పాట్లను గురువారం సబ్ కలెక్టర్  సహదిత్ వెంకట త్రివినాగ్ పరిశీలించారు. కాటమరాజు ఆలయాన్ని సందర్శించిన ఆయన ఈనెల 29వ తేదీ జరగనున్న కాటమరాజు తిరునాళ్లఏర్పాట్ల గురించి సబ్ కలెక్టర్ కు ఆలయ చైర్మన్ పల్లెబోయిన వెంకట రాజు యాదవ్ వివరించడం జరిగింది. తిరునాళ్ల సందర్భంగా వివిధ శాఖల అధికారులచే తిరుణాలను కట్టుదిట్టంగా నిర్వహించుటకు అధికారులకు సూచనలు ఇవ్వమని తగు సహాయం చేయమని సబ్ కలెక్టర్ ను కోరారు. తిరుణాల సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ వారిచే వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయించాలని వచ్చిన భక్తులకు డీహైడ్రేషన్ వంటి సమస్యలు గానీ మరేదైనా సమస్యలు వచ్చినప్పుడు తక్షణమే స్పందించేలా చూడాలని కోరారు. ఆలయ కమిటీ బాధ్యులు పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్ ఆలయపరిసర ప్రాంతాల్లో కోనేటిలో ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ వారిచే ఏర్పాటు చేయించాలని, విద్యుత్ శాఖ వారిచే ఇప్పటికే యరగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఎరిక్షన్ బాబు సహకారంతో ఏర్పాటు చేయబడిన విద్యుత్ స్తంభాలు లైటింగ్ వ్యవస్థతో పాటు సెల్ఫోన్ టవరు లేని సమస్యను సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. సుమారు లక్షల మంది భక్తులు హాజరయ్యే ఈ తిరుణాలకు నీటి ఎద్దడి లేకుండా తగువిధంగా సహకరించమని ఆర్టీసీ బస్సు సౌకర్యంతో పాటువస్తున్నటు వంటి వందలాది వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు చేయుటకు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి తగువిధంగా సహాయం చేయమని వారిని కోరారు. అదేవిధంగా భవిష్యత్తులో వెలుగొండ జలాలు వచ్చిన పిమ్మట ఇప్పటి వరకు ఉన్న సుంకేసుల, కలనూతల దారి ఉపయోగంలో ఉండదని కావున సబ్ కలెక్టర్ ప్రత్యేకచొరవతో చిన్న దోర్నాల నుండి కాటంరాజు దేవాలయానికి వచ్చే దారిని పున: నిర్మించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం సబ్ కలెక్టర్ వెంకటత్రివినాగ్ ను ఆలయం లోపలికి తోడుకొని వెళ్లి గంగమ్మ తల్లికి, కాటమరాజు స్వామికి వారిచే పూలమాల వేసి పూజాధికాలు నిర్వహించారు. వెంకట్ రాజు యాదవ్,పి ఎల్ పి యాదవ్, బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్,పల్లెబోయినా గోపాల్ యాదవ్, నాగం వెంకటేష్ యాదవ్ లు దుశ్శాలువాలతో, పూల మాల తో సబ్ కలెక్టర్ నిప్రత్యేకంగా సత్కరించారు. అనంతరం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ మాట్లాడుతూతిరునాళ్ళ కు సంబంధించి సంబంధిత శాఖ అధికారులతోమాట్లాడి అన్ని విధాల సహకరిస్తానని తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో పలువురు యాదవ సోదరులు ఆలయ పూజారులు పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)